క్లుప్తంగా

అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



విగ్రహావిష్కరణలో ప్రజాప్రతినిధులు

మల్యాల: మండలంలోని తాటిపల్లి గ్రామంలో గురువారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ బింగి జ్యోత్స్న ఉపసర్పంచ్ పొన్నం జమున, బింగి వేణు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అట్ల మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సుంకపాటి టైటస్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణుతో కలిసి ఆవిష్కరించారు. గ్రామంలో భారీ ర్యాలీగా తరలివెళ్లి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆవిష్కరించారు.

హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభం



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

కథలాపూర్: కాంగ్రెస్ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రను కథలాపూర్ మండలకేంద్రంలో ఆ పార్టీ నాయకులు గురువారం ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించి పాలిస్తున్న బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలకు చరమగీతం పాడాలన్నారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.డీ అజీమ్, నాయకులు లింగంగౌడ్, ఎగ్యారపు శ్రీహరి, ఆకుల శంకర్, భూపెల్లి సంజీవ్, వర్ధినేని లింగారావు, మోహీన్ పాల్గొన్నారు.

భోజనశాల షెడ్డు పనులకు భూమిపూజ



భూమిపూజలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

కథలాపూర్: మండలంలోని అంబారిపేటలో ఓంకారేశ్వరస్వామి ఆలయం వద్ద భోజనశాల షెడ్డు పనులకు గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు భూమిపూజ చేశారు. ఈ షెడ్డు నిర్మాణానికి అంబారిపేట–సౌదీ అరేబియా మిత్రులు రూ.15లక్షలు విరాళంగా ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఉత్సవాల సమయంలో భక్తులు భోజనం చేసేందుకు అనువుగా ఉండేలా షెడ్డును నిర్మిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సర్పంచ్ గోపు శ్రీనివాస్, ఎంపీటీసీ వేముల గంగరాజం, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు చీటి విద్యాసాగర్‌రావు, ఉపసర్పంచ్ కుత్తాల రాజారెడ్డి, అర్చకులు పద్మనాభచార్యులు, ప్రకాశ్, గోపి, చిన్నయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి సహకరించాలి



విరాళం అందజేస్తున్న దాతలు

మల్లాపూర్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్తులు సహకరించాలని సర్పంచ్ బిట్ల సరోజన కోరారు. ఈ మేరకు గురువారం మండలంలోని వేంపల్లి పాఠశాల అభివృద్ధి కోసం వేల్పుల గంగమల్లు–బోజయ్య స్మారకార్థం రూ.10వేలు విరాళంగా అందజేశారు. ఎంపీటీసీ గుగ్లావత్ భూమి, ఉపసర్పంచ్ వెల్మల రాజనర్సయ్య, హెచ్‌ఎం జక్కుల నవీన్‌కుమార్, ఎస్‌ఎంసీ చైర్మన్ రొద్ద రాజు, వైస్‌చైర్మన్ జక్కని లాస్య పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు యూనిఫాం పంపిణీ



యూనిఫాం అందిస్తున్న మున్సిపల్ చైర్మన్

రాయికల్: పారిశుధ్య కార్మికులకు గురువారం మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు ఆధ్వర్యంలో యూనిఫాం పంపిణీ చేశారు. వైస్ చైర్మన్ రమాదేవి, కమిషనర్ సంతోష్‌కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

కోరుట్ల,కోరుట్లరూరల్/మల్యాల/కొండగట్టు/మల్లాపూర్/పెగడపల్లి/ఇబ్రహీంపట్నం/మేడిపెల్లి/కథలాపూర్/రాయికల్/జగిత్యాలరూరల్/సారంగాపూర్/ధర్మపురి/గొల్లపల్లి/సారంగాపూర్/బుగ్గారం/వెల్గటూర్: జిల్లావ్యాప్తంగా వాడవాడలా గణతంత్ర దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, యువజన సంఘాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. విద్యార్థులు జెండాలతో ర్యాలీ నిర్వహించారు.



కోరుట్ల, కోరుట్లరూరల్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



జగిత్యాలటౌన్: జెండా ఎగురవేస్తున్న అదనపు కలెక్టర్ లత



జగిత్యాలటౌన్: జిల్లా గ్రంథాలయంలో..



జగిత్యాలరూరల్ మండల పరిషత్ కార్యాలయంలో



మెట్‌పల్లి: కోర్టులో పతాకావిష్కరణ



కోరుట్ల, కోరుట్లరూరల్: ఆర్డీవో కార్యాలయంలో



ధర్మపురిలోని మున్సిపల్ కార్యాలయంలో..



ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయంలో..



పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో..



రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో..



మల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో



వెల్గటూర్: తహసీల్దార్ కార్యాలయంలో..



బుగ్గారంలో జెండా వందనం



సారంగాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో..

రిటైర్డ్ సైనికునికి సన్మానం



ప్రవీణ్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

కోరుట్లరూరల్: మండలంలోని సంగెం గ్రామంలో పైడిమడుగు గ్రామానికి చెందిన రిటైర్డ్ సైనికుడు మచ్చ ప్రవీణ్‌ను గణతంత్ర దినోత్సవం సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్రని గణేశ్, పద్మశాలి సంఘం నాయకులు నడికట్ల రమేశ్, నడికట్ల శంకర్, అల్లె రత్నాకర్, చింతకింది రాజేశ్, చిప్ప జగదీష్, గొడుబర్ల శంకర్, రవి పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు బహూకరణ



నగదు అందజేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

జగిత్యాలరూరల్: జగిత్యాలరూరల్ మండలం పొరండ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో గత సంవత్సరం పదో తరగతిలో 9.3 జీపీఏ సాధించిన ముగ్గురు విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ.5,116 నగదును సర్పంచ్ పొగ్గు సంధ్యారాణి గురువారం గణతంత్ర వేడుకల్లో విద్యార్థులకు అందజేశారు. అలాగే సిరిపురం శ్రీనివాస్ రూ.5,116, చౌటపల్లి నరేశ్, ప్రభాకర్, కర్నాల మధు, గాలిపల్లి వనజ, పడాల ప్రవీణ్ రూ.వెయ్యి చొప్పున విద్యార్థులకు బహూకరించారు. ఎంపీటీసీ ఆరె సౌజన్య, ప్రధానోపాధ్యాయుడు రాంమనోహర్‌రావు, ఉపాధ్యాయుడు బోగ రమేశ్, రామకృష్ణ, ప్రవీణ్, రాంరెడ్డి, నర్సయ్య, శ్రీకళ, సరిత, నజీమోద్దీన్, దత్తాత్రి, అంజయ్య, సంధ్యారాణి పాల్గొన్నారు.

అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పది



రక్తదానం చేస్తున్న విద్యార్థులు



రక్తదానం చేసిన డా.సంజయ్‌కుమార్‌కు సన్మానం

జగిత్యాల: అన్నిదానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్ అన్నారు. ఈ మేరకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో మెగా రక్తదాన దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వాస్పత్రి రక్తనిధి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం నిర్వహణ అభినందనీయం

మల్లాపూర్: రక్తదానం మహాదానమని, సోము మనోజ్ స్మారక రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ సంజయ్‌కుమార్ కొనియాడారు. ఈ మేరకు గురువారం మండలంలోని రాఘవపేటలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని ఆయన రక్తదానం చేశారు. వైద్యబృందానికి ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నత్తి లావణ్య, సీనియర్ నాయకులు నత్తి నర్సయ్య, బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకులు బైరి రవికుమార్‌యాదవ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ బైరి రాకేశ్‌యాదవ్, నాయకులు ఓస రాజిరెడ్డి, సోము సతీశ్, దాసరి మనోజ్, నత్తి శేఖర్, బర్కం శంకర్, కొక్కు అశోక్, బైరి రాజ్‌కుమార్, ఎడ్ల వెంకటేశ్, గాజుల గంగాధర్, గంధం రమేశ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం



బహుమతి ప్రదానం చేస్తున్న రవీందర్‌రెడ్డి

జగిత్యాలరూరల్: క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని బీజేపీ నియోజకవర్గ నాయకుడు ముదుగంటి రవీందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం జగిత్యాలరూరల్ మండలం చల్‌గల్ గ్రామంలో మొర్రి విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలు గురువారం ఉత్సాహంగా ముగిశాయి. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 9 టీమ్‌లు పోటీల్లో పాల్గొనగా తుంగూర్ గ్రామ యువకులు విన్నర్‌గా, చిత్రవేణిగూడెం యువకులు రన్నరప్‌గా నిలిచారు. విజేతలకు నగదు బహుమతి ప్రదానం చేశారు. ఎంపీపీ మసర్తి రమేశ్, జెడ్పీటీసీ పాత పద్మ, వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్‌రావు, సర్పంచ్ గుడిసె శ్రీమతి, ఎంపీటీసీ ఆడెపు మల్లీశ్వరి పాల్గొన్నారు.

సాంబశివున్ని దర్శించుకున్న న్యాయవాదులు

ధర్మపురి: మండలంలోని నేరెల్ల సాంబశివ దేవాలయంలో గురువారం న్యాయవాదులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ చైర్మన్ కాసారపు రాజాగౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు తాండ్ర సురేందర్, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎస్పీ సుబ్రహ్మణ్యం, జ్ఞాన ప్రకాశ్, బెత్తపు లక్ష్మన్, న్యాయవాదులు లింగారెడ్డి, చంద్రమోహన్, జాజాల రమేశ్ పూజల్లో పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన



కోరుట్ల, కోరుట్లరూరల్: ర్యాలీలో విద్యార్థులు



మేడిపెల్లి: వేషధారణల్లో చిన్నారులు



రాయికల్‌లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో



ఇబ్రహీంపట్నంలో వేషధారణలో విద్యార్థులు

జగిత్యాల జిల్లావ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ వేషధారణల్లో అలరించారు.

యువత క్రీడల్లో రాణించాలి

కథలాపూర్: యువత క్రీడల్లో రాణించాలని బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని సిరికొండలో యువకులకు క్రికెట్ బ్యాట్స్ బహూకరించారు. నాయకులు బద్రి సత్యం, శ్రీనివాస్, సాయి, జ్యోతిబాబు, రుతిక్, వెంకటేశ్ పాల్గొన్నారు.



క్రికెట్ బ్యాట్లు అందజేస్తున్న గోపాల్‌రెడ్డి

బీజేపీకి కార్యకర్తలే బలం

సారంగాపూర్: బీజేపీకి పార్టీ కార్యకర్తలే బలమని పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి ముదుగంటి రవీందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల ఇళ్లలోకి వెళ్లి వారిని కలిశారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. జగిత్యాల నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి పార్టీ కార్యకర్తలు కలిసి పనిచేయాలని కోరారు. పార్టీ నాయకులు సబ్బదేవరాజం, కంది రమేశ్, ముమ్మడి శశి, భూమేష్, సంతోష్, రాజు తదితరులు ఉన్నారు.

వైభవంగా వసంత పంచమి వేడుకలు



మల్లాపూర్ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో



మల్యాల: వసంత పంచమి పూజలు



కొడిమ్యాల: వాసవి హైస్కూల్‌లో పూజలు

కోరుట్ల: పట్టణంలోని అయ్యప్ప గుట్టపై ఉన్న సరస్వతీ ఆలయంలో సరస్వతీ దేవి జన్మదినం సందర్భంగా గురువారం వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. సరస్వతీ శిశుమందిర్‌లో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షుడు చిదురాల నారాయణ, అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మల్యాల: మండలంలోని నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో శ్రీ సరస్వతీ ఆలయంలో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ కమలాకర్‌రావు దంపతులు హోమం నిర్వహించారు.

మల్లాపూర్: మండలంలోని వేంపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీసరస్వతి విగ్రహం వద్ద ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, మహిళలు, విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. సర్పంచ్ బిట్ల సరోజన, ఎంపీటీసీ గుగ్లావత్ భూమి, ఉపసర్పంచ్ వెల్మల రాజనర్సయ్య పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీసరస్వతీ ధ్యాన పీఠం 1983–84 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని 250 మందికి పైగా విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పాఠశాల పూర్వ విద్యార్థులు నక్త జ్యోతిర్మయి, వెంకటేశ్వర రాజు దంపతుల సహకారంతో అందించారు.

మల్లాపూర్: మల్లాపూర్‌లో ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరిమాత ఆలయంలో వేడుకలు నిర్వహించారు. సాతారం ప్రభుత్వ పాఠశాలలో శ్రీసరస్వతి విగ్రహం వద్ద చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

మెట్‌పల్లి: పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. మార్కండేయ మందిరంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ధ్యావనపల్లి రాజారాం పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦నిత్యావసరాలు పంపిణీ

మల్లాపూర్: మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్ట్ అండగా నిలిచింది. ఇటీవల గడ్డం రమేశ్ గుండెపోటుతో మృతిచెందాడు. ఈ మేరకు గురువారం ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్‌రెడ్డి, చిట్టాపూర్ పీఏసీఎస్ చైర్మన్ నేరేళ్ల మోహన్‌రెడ్డితో కలిసి మృతుడి భార్య చిన్నమ్మకి నెలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్‌రాజు, ట్రస్ట్ సభ్యులు దీపక్, గణేశ్, నాగ శ్రీనివాస్, భగత్‌తేజ, రాంప్రసాద పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లు..

గొల్లపల్లి: మండలంలోని ఇస్రాజ్‌పల్లి గ్రామంలో ఎస్‌జీటీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సొసైటీ ఆఫ్ గాడ్ ఇన్ క్రైస్టు ట్రస్టు ఆధ్వర్యంలో చర్చ్ ఫాదర్ బిషప్ డేవిడ్ అంతర్పుల, సర్పంచ్ చిర్ర గంగాధర్ ఎగ్జామ్ ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. ఎస్‌జీటీ సెక్రటరీ శ్రీనివాస్, ఉపసర్పంచ్ వెంకటేశ్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ మచ్చ శ్రీనివాస్, హెచ్‌ఎం అంబాజీ నాయక్, ఉపాధ్యాయులు మధుసూదన్, పూర్ణ చందర్, లచ్చయ్య, నాగేందర్‌సింగ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి



సరుకులు అందజేస్తున్న దాత

రాయికల్: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితేనే ఉన్నతస్థాయికి ఎదుగుతారని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. ఈ మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఉత్తేజంలో భాగంగా లయన్స్‌క్లబ్ చొరవతో సుభాషిణి నర్సు రెండు నెలలకు సరిపడా అల్పాహార సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా వారిని లయన్స్‌క్లబ్ సభ్యులు అభినందించారు. సర్పంచ్ బెక్కం తిరుపతి, ఎంపీటీసీ శ్రీనివాస్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు దివాకర్‌రెడ్డి, డీసీ మ్యాకల రమేశ్, బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రంజిత్, కోశాధికారి కడకుంట్ల నరేశ్, ఉపాధ్యక్షుడు మచ్చ శేఖర్, సభ్యులు కాటిపల్లి రాంరెడ్డి, దాసరి గంగాధర్, ఎలిగేటి అనిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బెంచీలు, వాటర్‌ట్యాంక్ వితరణ



బెంచీలు, వాటర్ ట్యాంక్ అందజేస్తున్న దాతలు

రాయికల్: మండలంలోని కట్కాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గురువారం సర్పంచ్ ముద్దసాని రాజమౌళి నాలుగు టేబుళ్లు, పంచాయతీ కార్యదర్శి తోట రాజేశ్‌కుమార్ వాటర్‌ట్యాంక్ అందజేశారు. వీటి విలువ సుమారు రూ.20 వేలు ఉంటుందని హెచ్‌ఎం మల్లేశం తెలిపారు. ఉపాధ్యాయులు రాము, గంగాధర్ పాల్గొన్నారు.